నేడు పాలకుర్తిలో గిరిజనుల మహాధర్నా

శ్రీను కుటుంబానికి న్యాయం చేయాలని బీఆర్ఎస్ డిమాండ్

మాట్లాడుతున్న గిరిజన సంఘం నాయకులు

పాలకుర్తి, అక్టోబర్ 25: మండలంలోని కొండాపురం శివారు మేకల తండాకు చెందిన లకావత్ శ్రీను ఇటీవల పోలీస్‌స్టేషన్‌లోనే ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడిన నేపథ్యంలో దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పాలకుర్తిలో గిరిజనులు మహాధర్నా నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు ధరావత్ యాకూబ్‌నాయక్, జిల్లా నాయకుడు జర్పుల బాలునాయక్ శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ మహాధర్నాకు మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, శాసనమండలి పక్షనేత సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ హాజరవుతారని చెప్పారు. పోలీస్ స్టేషన్ సాక్షిగా గిరిజన యువకుడు ఆత్మహత్య చేసుకున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. గిరిజనుల ప్రాణాలంటే ప్రభుత్వానికి లెక్కలేదా అని వారు ప్రశ్నించారు. మృతుడి కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు ధరావత్ రాంసింగ్, బానోత్ మహేందర్, బాలునాయక్, లావుడ్యా దేవేందర్, సుధాకర్‌నాయక్, బోడ గోవర్ధన్, వాసునాయక్, నేపాల్, లకావత్ వెంకట్, నాగరాజు పాల్గొన్నారు.

జీపీల్లో బీసీ కమిషన్ నోటిఫికేషన్ ప్రదర్శన

బచ్చన్నపేట, అక్టోబర్ 25 : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో శుక్రవారం బీసీ కమిషన్ అందించిన నోటిఫికేషన్‌ను ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు జీపీ నోటీసు బోర్డుపై ప్రదర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏమైనా మార్పులు, అభ్యంతరాలుంటే వచ్చే నెల 13వ తేదీ వరకు బీసీ కమిషన్‌కు తెలుపాలని అందులో పేర్కొన్నారు. నోటీసులను శుక్రవారం బచ్చన్నపేట,ఆలీంపూర్, కొడవటూరు, కట్కూర్, బండనాగారం, తమ్మడపల్లి, గోపాల్‌నగర్ తదితర గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో ప్రజలకు సమాచారం నిమిత్తం ఎంపీడీవో మల్లికార్జున్ ఆదేశాల మేరకు నోటిఫికేషన్‌ను అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకటాచారి, రాజశేఖర్, రూపాచైతన్య, ప్రశాంత్‌ఆచార్యా, భరత్‌కుమార్, సౌజన్య, మోకు కవిత పాల్గొన్నారు.

ఏఎన్ఎం, అకౌంటెంట్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, అక్టోబర్ 25 : జిల్లాలోని రఘునాథపల్లి, తరిగొప్పుల మండలాలకు చెందిన కేజీబీవీల్లో రెండు ఏఎన్ఎం పోస్టులతో పాటు లింగాల ఘనపురం, పాలకుర్తి, నర్మెట, తరిగొప్పులలో ఖాళీగా ఉన్న నాలుగు అకౌంటెంట్ పోస్టులకు అర్హులైన మహిళా అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో రాము తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఏఎన్ఎం పోస్టులకు ఇంటర్మీడియట్, ఏఎన్ఎం శిక్షణ సర్టిఫికెట్స్ కలిగి ఉండాలని పేర్కొన్నారు. అదేవిధంగా అకౌంటెంట్ ఉద్యోగాలకు బీ.కామ్ కంప్యూటర్ లేదా బీ.కామ్ సర్టిఫికెట్ విత్ బేసిక్ కంప్యూటర్ స్కిల్స్ (ఎంఎస్ వర్క్, ఎక్సెల్) కలిగి ఉండాలని సూచించారు. అభ్యర్థులు వచ్చే నెల 5వ తేదీలోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు.

ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారిగా తమ్మి స్రవంతి

పాలకుర్తి, అక్టోబర్ 25: ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారిగా మండల కేంద్రానికి చెందిన తమ్మి స్రవంతిరాంబాబుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తమ్మి స్రవంతితో పాటు మండల కేంద్రానికి వ్యాపారవేత్త చారగొండ్ల ప్రసాద్‌ను వాసవీ సేవాదల్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా, గజ్జి సంతోష్‌కుమార్‌ను ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

రఘునాథపల్లి, అక్టోబర్ 25 : మండలంలోని ఇబ్రహీంపూర్‌లో కాంగ్రెస్ నాయకుడు ఇంగోళ్ల హేమేందర్ సతీమణి విమల(40) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. మృతురాలి కుటుంబాన్ని నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోకల శ్రీనివాస్, కాసర్ల లక్ష్మయ్య, కుర్తాల భాస్కర్, గ్యార నాగరాజు, దొరగల్ల గట్టయ్య, కొత్తపల్లి కిరణ్, నర్సింగరావు, శ్రీధర్, కృష్ణ పాల్గొన్నారు.

యాదవ పోరాట సమితి మండల అధ్యక్షుడిగా రాజేందర్

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 25 : యాదవ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడిగా మండలంలోని ఇప్పగూడేనికి చెందిన మంద రాజేందర్‌ను ఎన్నుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సంఘం జిల్లా అధ్యక్షుడు తాటికొండ వెంకటేశ్ యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని రాఘవాపూర్‌లో నిర్వహించిన సంఘం సమావేశంలో మండల అధ్యక్షుడిగా మంద రాజేందర్‌ను ఎన్నుకున్నామని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

డాక్యుమెంట్స్ పోయినది

నేను అనగా పంచ రామ్ మోహన్ రెడ్డి S/o ఆదిరెడ్డి R/o. 23-6-85,సిగ్నేచర్ హోమ్స్, హంటర్ రోడ్,హనుమకొండ మనవి చేయునది.నేను దిన17-10-2024 రోజున అరాలత్ ప్రాంతంలో ఆటోలో ప్రయాణిస్తూ ఉండగా నాయొక్క భూమి డాక్యుమెంట్లు నెం. 3873/2011,3874/3011 గలవి పోయినవి,కావున ఇట్టి డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికినట్లయితే దయచేసి పైన తెలిపిన నా అడ్రస్ లోగాని,కింద తెలిపిన ఫోను నంబరులో గాని సంప్రదించి అందచేయగలరు.
9866552186

CHANGE OF NAME

★I, VINOD KUMAR REDDY ALLAM (OLD NAME), R/o H.No.1-1-218/A/1, prashanthNagar,Waddepally, Hanamkonda Mdl,. Hanumakonda Dist.506004, Hereby I declare that,I have changed My Name to ALLAM VINOD REDDY (NEW NAME).
NTW-425

WANTED

★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 9177333978.
WGL-NT-98842

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ప్రభుత్వాసుపత్రిలో కవల పిల్లలు జననం

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 25 : డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిలో కవల పిల్లలు జన్మించినట్లు వైద్య విధాన పరిషత్ ఇన్‌చార్జి జిల్లా అధికారి డాక్టర్ వీరాంజనేయులు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని శివునిపల్లికి చెందిన నెమిలిపురి సంతోష్ భార్య నవ్య పురిటి నొప్పులతో బాధపడుతుండగా సోమవారం ఉదయం ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చారని తెలిపారు. నవ్యకు రెండో కాన్పు కాగా కవల పిల్లలు ఉన్నట్లు మొదట్లోనే గుర్తించామన్నారు. ప్రతి నెలా వరంగల్‌లోని సీకేఎం ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించుకోగా డెలివరీకి ఇంకా 15 రోజులున్నప్పటికీ సోమవారం పురిటి నొప్పులతో ఆసుపత్రికి వచ్చారని ఆయన తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న వైద్యులు, ఏఎన్‌యంలు సాధారణ కాన్పు చేయగా ఉదయం 3 గంటలకు 2.4 కిలోల బరువుతో పాప, 2.6 బరువుతో బాబు జన్మించారన్నారు. శిశువులిద్దరినీ వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు పంపించగా శుక్రవారం వచ్చారని తెలిపారు. పిల్లలు ఇద్దరూ క్షేమంగా ఉన్నారన్నారు. ప్రభుత్వాసుపత్రిలో సాధారణ కాన్పులో కవల పిల్లలు జన్మించడం మొదటిసారి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం హెచ్‌వో డాక్టర్ సుధీర్, దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ వీరాంజ నేయులు, డాక్టర్లు సంధ్య, సునీత, రవికుమార్, జనార్ధన్ పాల్గొన్నారు.

'కల్యాణలక్ష్మి'తో పేదింటి ఆడబిడ్డలకు భరోసా

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- 93 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ


లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ) : గత బీఆర్ఎస్ పాలనలో పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో మాజీ సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం ఆయన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. జనగామ టౌన్, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 93 మంది లబ్ధిదారులకు రూ.లక్షా 116 చొప్పున రూ.9,310,788 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్ దేనని స్పష్టం చేశారు. పేదల సంక్షేమం కోసం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, మార్కెట్ చైర్మన్ బునక శివరాజ్‌యాదవ్, బీఆర్ఎస్, కాంగ్రెస్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించే బాధ్యత నాదే..

నియోజకవర్గంలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తననేదని ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనగామ టౌన్, జనగామ, బచ్చన్నపేట, నర్మెట్ట, తరిగొప్పుల మండలాలకు చెందిన 70 మంది లబ్ధిదారులకు 22,48,500 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. పల్లా మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తన సొంత దవాఖాన నీలిమా హాస్పిటల్‌లో ఉచిత వైద్యం కొనసాగుతుందన్నారు. నిత్యం నియోజకవర్గానికి చెందిన 350 మంది రోగులు వస్తున్నారని వారి కోసం దవాఖాన ఆవరణలో ప్రత్యేక హాల్ నిర్మించినట్లు తెలిపారు. పార్టీలకతీతంగా దవాఖానలో వైద్య సేవలు కొనసాగుతాయనని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని దయానిలయం హాస్టల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే వారి బాగోగులను తెలుసుకున్నారు. కార్యక్రమంలో దయానిలయం వ్యవస్థాపకులు కెఎం జాన్, జయమని జాన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతల వాగ్వాదం..

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య మాటల యుద్ధం జరిగింది. తొలుత వేదికపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో లేదంటూ స్థానిక కాంగ్రెస్ నాయకులు గొవడకు దిగారు. అనంతరం మున్సిపల్ కౌన్సిలర్ వాంకుడోత్ అనిత మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన కల్యాణలక్ష్మి నగదుతోపాటు తులం బంగారం హామీ ఏమైందంటూ ప్రశ్నించారు. దీంతో కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ హామీలను ప్రస్తావిస్తూ వాగ్వివాదానికి దిగారు. వేదికపైకి వచ్చేందుకు ప్రయత్నించడంతో ఘర్షణ వాతావరణం నెలకొనడంతో పోలీసులు జోక్యం చేసుకొని ఇరువర్గాలకు నచ్చజెప్పారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమానికి సంబంధం లేని వ్యక్తులు వచ్చి ఎస్టీ మహిళా కౌన్సిలర్‌తో వాగ్వివాదానికి దిగడమేంటని కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి : కలెక్టర్

మోడల్ స్కూల్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ పాషా

నర్మెట, అక్టోబర్ 25: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మంచి ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ పాషా అధికారులను ఆదేశించారు. మండలంలోని మాన్‌సింగ్‌తండాలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంతో పాటు నర్మెటలోని తెలంగాణ మోడల్ స్కూల్, హాస్టల్‌ను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. కేజీబీవీలో రికార్డులను, అమ్మ ఆదర్శ కమిటీ చేపట్టిన పనులను పరిశీలించారు. మిగిలిన పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తరగతిగదులకు పాములు రాకుండా కిటికీలకు మెష్ డోర్‌లను ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాల ఆవరణను శుభ్రం చేయించాలని ఎంపీడీవోను కోరారు. కూరగాయలు నాణ్యత లేకపోవడంతో సరఫరా చేసే కాంట్రాక్టర్‌కు నోటీసులు అందించి వివరణ తీసుకోవాలని, లేకుంటే అతడి కాంట్రాక్టును రద్దు చేయాలని డీఈవో రామును ఆదేశించారు. అనంతరం మోడల్ స్కూల్‌లో రికార్డులను పరిశీలించి విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని ప్రిన్సిపాల్ పుష్పకుమారికి సూచించారు. పాఠశాలలో ఎలక్రికల్, కిచన్ షెడ్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని ఎంఈవో ఐలయ్యను ఆదేశించారు. మోడల్ స్కూల్ హాస్టల్ బాత్‌రూంలలో సరిగా నల్లాలు లేవని వెంటనే వాటిని రిపేరు చేయించాలని విద్యార్థులు కలెక్టర్‌ను కోరారు. స్నానానికి వేడినీరు వచ్చేలా చూడాలని కలెక్టర్ కోరారు. దీంతో వెంటనే అసంపూర్తిగా ఉన్న పనులకు ఎస్టిమేట్ వేయించి, మరమ్మతులు చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, ఎంఈవో ఐలయ్య, డిప్యూటీ తహసీల్దార్ వేణు, ఆర్ఐ సాయిబాబా, మోడల్, కేజీబీవీ ప్రిన్సిపాల్స్ పుష్పకుమారి, రజిత, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

దేవరుప్పుల/జఫర్‌గఢ్, అక్టోబర్ 25: విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్పులను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల విద్యార్థులతో శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ హుస్సేన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని ఆమె కోరారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం, నాయకులు పూజ, స్పందన, సంధ్య, అరున్, కళ్యాణ్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా జఫర్‌గఢ్‌లోని తహసిల్ ఆఫీస్ ఎదుట ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సిరికొండ అర్జున్ నేతృత్వంలో ధర్నా నిర్వహించారు. విద్యార్థులకు చెల్లించాల్సి ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ నిధులు విడుదల చేయకుంటే ఆందోళన నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

దివ్యాంగులను గౌరవించాలి

జనగామ చౌరస్తా, అక్టోబర్ 25 : దివ్యాంగులను ప్రతిఒక్కరూ గౌరవించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో తెలంగాణ వికలాంగుల వేదిక ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల చట్టం-2016 ప్రచార కర పత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగుల వైకల్యంపై కించపర్చేలా వ్యాఖ్యలు చేసేవారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మేకల సమ్మయ్య, మహిళా అధ్యక్షురాలు బొట్ల సుమతి, నాయకులు ఐలేష్, సంపత్, సుధాకర్, మల్లేశ్, స్వరూప, సత్తిరెడ్డి, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం : డీసీపీ

రక్తదాతకు ప్రశంసా పత్రం ఇస్తున్న రాజమహేంద్రనాయక్

జనగామ చౌరస్తా, అక్టోబర్ 25 : రక్తదానం మరొకరికి ప్రాణ దానం అవుతుందని వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జూబ్లీ ఫంక్షన్ హాల్లో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. దాతల నుంచి 221 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. తొలుత డీసీపీ రక్తదానం చేశారు. ఆయన మాట్లాడుతూ పోలీసు అమర వీరుల స్మారకార్థం 1960 నుంచి సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా సొసైటీ చైర్మెన్ డాక్టర్ డీ లవకుమార్ రెడ్డి, ఏసీపీ పార్థసారథి, సీఐలు దామోదర్‌రెడ్డి, అబ్బయ్య, బ్లడ్ బ్యాంకు వైద్యాధికారులు డాక్టర్ కరుణాకర్‌రాజు, దివ్య, ఎస్సైలు భరత్, శ్వేత, హమీద్, రెడ్ క్రాస్ మెంబర్లు డాక్టర్ సీహెచ్ రాజమౌళి, కన్న పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై తప్పుడు రాతలు

ఎస్సైకి బీఆర్ఎస్ శ్రేణుల ఫిర్యాదు

పాలకుర్తిలో ఎస్సైకి ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాలకుర్తి, అక్టోబర్ 25: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై విశాలభారతి, తొలివెలుగు డిజిటల్ పత్రికలు తప్పుడు కథనాలు ఇవ్వడంపై బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం మండల కేంద్రంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై దూలం పవన్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ పత్రికలు ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మలన్నారు. కొన్ని ఆన్‌లైన్ పత్రికలు ప్రజా నాయకుడు ఎర్రబెల్లిపై తప్పుడు వార్తలు రాస్తే క్షమించేది లేదన్నారు. బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, నాయకులు ధరావత్ యాకూబ్‌నాయక్, కడుదుల కర్ణాకర్‌రెడ్డి, ఎడవెల్లి కృష్ణ, గడ్డం కిరణ్, దొంతమల్ల గణేశ్, గర్వందుల మల్లేశ్, బండి కిరణ్, సుధాకర్‌చ, జీడి మనోహర్, బీరెల్లి రవివర్మ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణపై ప్రచారం

జనగామ చౌరస్తా, అక్టోబర్ 25 : రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లాకేంద్రంలోని గిర్నిగడ్డ లేబర్ అడ్డా వద్ద హెచ్ఐవీ ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. కళా బృందం ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యపర్చారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రక్షణ లేని శృంగారం, కలుషితమైన రక్తమార్పిడి, సిరంజిలు వినియోగించడం, ఎయిడ్స్ ఉన్న గర్భిణికి పుట్టబోయే శిశువుకి కూడా హెచ్ఐవీ పాజిటివ్ వ్యాపిస్తుందని తెలిపారు. స్టేట్ ప్రోగ్రాం అధికారి స్వామి, డాక్టర్ డీపీఎం స్వప్న మాధురి, ఐసీటీసీ కౌన్సిలర్ సతీశ్, పద్మ, మారి సంస్థ పీఎం విజయ మోహన్, శ్రీకాంత్, కళాకారులు సందీప్, అర్జున్ పాల్గొన్నారు.

సోనియాగాంధీ పుట్టిన రోజు వరకు పంట రుణాల మాఫీ : కడియం

ఇప్పగూడెం, నర్సింగపురంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు శ్రీహరి, యశస్వినీరెడ్డి

స్టేషన్ ఘన్‌పూర్/లింగాలఘనపురం, అక్టోబర్ 25 : సోనియాగాంధీ పుట్టిన రోజు వచ్చే డిసెంబర్ 9వ తేదీ వరకు రాష్ట్రంలోని అర్హులైన రైతులందరికీ రూ.2 లక్షల లోపు పంట రుణాలు మాఫీ చేస్తామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని ఇప్పగూడెం, లింగాలఘనపురం మండలం గుమ్మడవెల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. రాష్ట్రంలోని 42 లక్షల మంది రైతులకు రూ.31 వేల కోట్ల పంట రుణాలను మాఫీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులు కష్టపడి పండించిన పంట దళారులకు అమ్మి మోసపోవద్దనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని వివరించారు. 17 శాతంలోపు తేమ ఉండేలా, తమ కల్లాల వద్దనే ఆరబోసిన ధాన్యాన్ని తీసుకురావాలని ఆయన రైతులకు సూచించారు. 'నేను కూడా పది ఎకరాల్లో సన్న రకం ధాన్యం పండించాను, కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయిస్తానని కడియం తెలిపారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నవంబర్ నెల చివరి నాటికి సీఎంతో శంకుస్థాపన చేయిస్తామన్నారు. ఇప్పగూడెంలో రూ.2 కోట్లతో సీసీ రోడ్లను వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దూదిపాల నరెందర్ రెడ్డి, వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, మార్కెట్ చైర్‌పర్సన్ జే. లావణ్యాశిరీష్ రెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, సొసైటీ సీఈవో మగ్గుం అలీ, మండల వ్యవసాయాధికారి చంద్రన్‌కుమార్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయశ్రీ, ఏపీఎం కుమారస్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిరీష్ రెడ్డి, సింగపురం వెంకటయ్య, తోట వెంకన్న, చట్ల యాకయ్య, మందపురం ఎల్లగౌడ్ పాల్గొన్నారు. లింగాలఘనపురం మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో డీసీవో రాజేందర్‌రెడ్డి, డీఏవో రామారావునాయక్, జనగామ ఆర్డీవో కొమురయ్య, తహసీల్దార్ రవీందర్, సొసైటీ చైర్మన్ బుషిగంపల ఉపేందర్, మాజీ జడ్పీటీసీలు గుడి వంశీధర్‌రెడ్డి, గోసంగి కిష్టయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్, డైరెక్టర్లు నీలం మోహన్, శ్రీలతా రెడ్డి, ఏవో వెంకటేశ్వర్లు, సొసైటీ సీఈవో మబ్బు మల్లేశం, మాజీ సర్పంచ్‌లు కత్తుల శ్రీపాల్‌రెడ్డి, చెట్టుపెల్లి సంజీవరెడ్డి పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : యశస్వినీరెడ్డి

పాలకుర్తి/కొడకండ్ల/దేవరుప్పుల, అక్టోబర్ 25: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. శుక్రవారం పాలకుర్తి మండలం లక్ష్మీనారాయణపురం, ముత్తారం, తీగారం, కొడకండ్ల మండలం నర్సింగపురం, దేవరుప్పుల మండలం మన్‌పహాడ్, దేవునిగుట్ట తండా, తూర్పుతండాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ధర్మగడ్డ తండా, బంజర కాటన్ మిల్లులో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా యశస్వినీరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి రైతుల సంక్షేమం కోసం రూ.2 లక్షల లోపు పంట రుణాలు మాఫీ చేశారని తెలిపారు. క్వింటాల్ ధాన్యానికి మద్దతు ధర రూ.2300, సన్న రకం ధాన్యానికి బోనస్ రూ.500 చెల్లిస్తామన్నారు. ధాన్యం కొనుగోళ్లలో మోసాలకు పాల్పడ